

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా



సంపుటి - 06 | సంచిక 282 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 09, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# సామాన్యుల హక్కులను శాసిస్తున్నారు

సామాన్యుల హక్కులను శాసిస్తున్నారు

సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేయాలి

పేదవాడికి రక్షణ సమాచార హక్కు చట్టమే

ప్రభుత్వాల కన్నుగప్పి చేసే పనులన్నీ వెలుగు చూపేది ఆర్టిఐ చట్టమే

ఆర్టిఐ చట్టం రూపకర్త వైఎస్సార్ పేదల రక్షణకు హక్కులు కల్పించారు

సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు

ప్రభుత్వాలు మారుతున్న కొద్ది చట్టం హక్కులను తొలగిస్తున్నారు

ఆర్టిఐ చట్టాన్ని సవరించుకుంటూ పోతే ప్రజల హక్కులకు రక్షణ దొరుకుతుందా

ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతుండడానికి ప్రధాన కారణం ఆర్టిఐ చట్టం నిర్వీర్యమే : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సామాన్యుల హక్కులు పకడ్బందీగా నిలబడాలంటే ఆర్టిఐ చట్టాన్ని బలోపేతం చేయాలని డాక్టర్ బరిగెల శివ కోరారు. ప్రజల హక్కులు హరించివేయబడుతున్న ప్రతిసారి ప్రజల రక్షణకు అండగా నిలుస్తూ ప్రతి విధములైన విషయాలను అణు అణువుకు సంబంధించిన వన్నింటిని వెలుగులోనికి తెచ్చుకొని సేకరించుకోవాలంటే సమాచార హక్కు చట్టం బలంగా కొనసాగించబడాలన్నారు. ప్రభుత్వాలు మారుతున్న కొద్ది ఆర్టిఐ చట్టంలోని కఠినతరమైన అంశాలను సవరించుకుంటూ పోతూ సంఘవిద్రోహి శక్తులుగా వెలుగొందుతున్న అవినీతి అక్రమార్కులకు రక్షణగా సమాచార హక్కు చట్టాన్ని అనుకూలంగా మారుస్తూ పేదవాని రక్షణను పేదవాని హక్కులను పేదవాని జీవనాన్ని పున్నోనికి దోచిపెట్టే విధంగా సమాచార హక్కు చట్టాన్ని తొక్కేస్తున్నారన్నారు. 2005లో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబడ్డ సమాచార హక్కు చట్టాన్ని స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రూపకల్పన చేసి పేదవాని హక్కులను ఏ ఒక్కడు హరించడానికి వీల్లేదని ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి అంశము ప్రజాక్షేత్రంలో పెట్టబడాలనేది ప్రధాన సూక్తిగా భావించి సమాచార హక్కు చట్టం పేదోని హక్కుగా రూపొందించారన్నారు. అవినీతి లెక్కలను వెలుగు లోనికి తేవాలన్న అక్రమాలను బయటపెట్టాలన్న ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రభుత్వ వ్యవస్థల అవినీతి అక్రమాలకు సంబంధించిన కార్యక్రమాలను ప్రతి ఒక్క కార్యక్రమాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవడానికి క్షుణ్ణంగా పసిగట్టడానికి క్షుణ్ణంగా వెలుగు చూపడానికి ఆర్టిఐ చట్టం అన్నిటికి మించి సామాన్యులకు శక్తిని ఇస్తుందని గుర్తు చేశారు. నేడు దేశంలో కొనసాగించబడుతున్న పరిస్థితులను చూస్తూ ఉంటే. సమాచార హక్కు చట్టం అనేది కనక ఒక వేళ లేకపోయి ఉంటే దేశం ఎప్పుడో పూర్తిగా నిర్వీరమైపోయి ఉండేదన్నారు. ప్రజలకు రక్షణ కల్పించబడాలన్న ప్రభుత్వాలు మెరుగ్గా పనిచేయాలన్న ప్రభుత్వ వ్యవస్థలలో పనిచేస్తున్న అధికారులు నిజాయితీగా పని చేయాలన్న సమాచార హక్కు చట్టం ఒక్కటే పేదవాని ఆయుధంగా ఉపయోగపడుతుందన్నారు. ఆర్టిఐ చట్టాన్ని

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్




## దేశంలో అత్యున్నత పదవి..


# జీతం మాత్రం సున్నా!

ఉప రాష్ట్రపతి పదవికి జీతమంటూ ఏమీ ఉండదు

రాజ్యసభ చైర్మన్ హోదాలో ఏటా రూ.48 లక్షలు

రెండేళ్లకు పైగా పదవిలో కొనసాగితేనే పెన్షన్

జై భీమ్ న్యూస్ (ఢిల్లీ)



భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో రెండో అత్యున్నత పదవి ఉప రాష్ట్రపతి.. పేరుకు దేశంలో రెండో అత్యున్నత పదవే అయినా ప్రత్యక్షంగా జీతమంటూ లేని హోదా ఉప రాష్ట్రపతిది. దేశ ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ గానూ వ్యవహరిస్తారు. ఆ హోదాలో ఉప రాష్ట్రపతి జీతం అందుకుంటారు. శాలరీస్ అండ్ అలవెన్సెస్ ఆఫ్ ఆఫీసర్స్ ఆఫ్ పార్లమెంట్ యాక్ట్ -1953 ప్రకారం.. ఉప రాష్ట్రపతి జీతానికి సంబంధించి ఎలాంటి నిబంధన లేదు. రాజ్యసభకు చైర్మన్ గా వ్యవహరించినందుకు మాత్రమే ఆయనకు వేతనం, ఇతర భత్యాలు అందుతాయి అని అధికారులు స్పష్టం చేశారు. ఉప రాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ గా నెలకు రూ. 4 లక్షల చొప్పున ఏడాదికి రూ. 48 లక్షలు వేతనంగా పొందుతారు. ఉచిత నివాస సదుపాయం, వైద్య సేవలు, ప్రయాణ ఖర్చులు, ల్యాండ్‌లైన్ కనెక్షన్, మొబైల్ ఫోను, వ్యక్తిగత భద్రత, సిబ్బంది వంటి సదుపాయాలు అదనంగా ఉంటాయి. పదవీ విరమణ చేసిన ఉప రాష్ట్రపతికి నెలకు సుమారు రూ. 2 లక్షల పింఛనుతో పాటు ఉచితంగా టైప్-8 బంగ్లా సౌకర్యం లభిస్తుంది. అయితే, ఉప రాష్ట్రపతిగా కనీసం రెండేళ్లకు పైగా సేవలందించిన వారికే పింఛను పొందే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా, మాజీ ఉప రాష్ట్రపతికి ఒక సెక్రెటరీ, అడిషనల్ సెక్రెటరీ, వ్యక్తిగత సహాయకుడు, వైద్యుడు, నర్సింగ్ అధికారి, నలుగురు వ్యక్తిగత సిబ్బందిని కూడా కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది.




## అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

లంఛానంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

2

### మహిళా ఆర్చర్ చికితకు సిఎం రేవంత్ అభినందన

బంగారు పతకం సాధించేలా శిక్షణకు హామీ

హైదరాబాద్ : మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలోని షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు- రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

మావాడు రాజకీయాల్లో

## వస్తున్నాడు

కొడుకుతో కలసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల



2

## తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

డీపీఆర్, ముసాయిదా ఛ ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు

అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

వివరాలు 2లో

# సామాన్యుల హక్కులను శాసిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

సద్వినియోగపరచుకొని ఎదిగినటువంటి వ్యక్తులు లెక్కలు ఎంతమంది ఉన్నారని అందులో ముఖ్యమంత్రులు సైతం ఉన్నారన్న సంగతిని మర్చిపోకూడదన్నారు.ఆర్టిఐ చట్టం వ్యక్తుల జ్ఞానాలను మేధావుల పరిజ్ఞానాలను అత్యధిక స్థాయిలో పెంపొందించగలుగుతుందన్నారు.ఒక అంశాన్ని ఎంతటి లోతైన స్థాయిలో ముందుకు తీసుకుపోగలమో ఆర్టిఐ చట్టం విధానం వాటి అన్నిటినీ క్షుణ్ణంగా నేర్పిస్తుందన్నారు.2005 సంవత్సరం తర్వాత ఏ అధికారి ఐనా ఏ ప్రభుత్వమైనా ప్రజలను మోసం చేసి తప్పించుకు తిరుగుతాం అనుకోవడం చెల్లుబాటు కాలేకుండా పోతుందన్నారు.సామాన్యులు ప్రశ్నించడం ఏందని గమనించిన ప్రభుత్వాలు ఆర్టిఏ చట్టాన్ని ప్రధాన అంశాలను అన్నిటిని ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేసుకుంటూ వస్తూ వ్యక్తిగతమైన అంశాలు ఒకవైపు సమాచార సేకరణ అంశాలు మరోవైపు విభాగించుకుంటూ చట్టాన్ని కొనసాగిస్తున్నారన్నారు.ఆర్టిఐ చట్టం పేరు చెప్తేనే గజగజ వణికి పోతున్న అవినీతి అక్రమార్కులు సమాచార హక్కు చట్టం వాళ్ళ గుండెల్లో వణుకు పుట్టిస్తుందన్నారు.ఒకవైపు ప్రభుత్వ ఆస్తులను ప్రభుత్వ వ్యవస్థల ఆస్తులను అధికారిక హోదా కొనసాగుతున్న ప్రతి ఒక్కరు దొరికిందే అదును అనుకుని దోపిడీకి పాల్పడుతూ మరోవైపు ప్రభుత్వ ఆస్తులను రక్షించుకొనుటకు ప్రభుత్వ వ్యవస్థలోనే ఆస్తులను రక్షించుకొనుటకు సెమినార్స్ నిర్వహించుకుంటూ ఎంత గొప్ప స్వభావాన్ని ప్రదర్శిస్తున్నారో ప్రజలంతా పసిగట్టాలన్నారు.ప్రజల హక్కులు కాపాడబడే విధంగా పార్టీ చట్టం పుట్టడం పేద ప్రజలకు గొప్ప భాగ్యం అన్నారు.అధికారుల వ్యక్తిగత భావాలు దెబ్బతింటున్నాయంటూ సమాచార హక్కు చట్టాన్ని అధికారులు కనుగుణంగా మార్చుకుంటున్నారన్నారు.ప్రభుత్వ ఆస్తులు రక్షించబడేదే ఆర్టిఐ చట్టంతో అయినప్పుడు ఆర్టిఐ చట్టాన్ని ఎంత భద్రంగా కాపాడుకోవాలి అన్నారు. ఏలాంటి తప్పిదాలనైనా ఇట్టే పసిగట్టేది కేవలం ఆర్టిఐ చట్టం మాత్రమే దానిని బలంగా విశ్వసించాలన్నారు.రాజకీయ నాయకుల ఆస్తులను రాజకీయ నాయకులు ఎన్నికలలో నిలబడ్డప్పుడు పొందుపరుస్తున్న అఫిడవిట్ అన్నింటిని క్షున్నంగా లెక్కలు తెరిచేది సమాచార హక్కు చట్టం మాత్రమే అన్నారు.అందరి బాగోతాలను అన్ని రూపాల్లో బయటకు తీసుకోవడానికి ఏకైక మార్గం సమాచార హక్కు చట్టాన్ని బలోపేతం చేయడమే అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ఆర్టిఐ శాఖ కమిషనర్ గా నియమితులైన కమిషనర్ అయోధ్య రెడ్డి సమాచార హక్కు చట్టాన్ని బలపరిచి ప్రభుత్వానికి ఒకవైపు గౌరవం తెచ్చి పెడుతూనే మరోవైపు సామాన్యుని హక్కులకు రక్షణగా సమాచార హక్కు చట్టాన్ని ఉన్నత స్థాయిలో బలోపేతం చేయాలన్నారు.సమాచార హక్కు చట్టం కింద విలువైన సమాచారాలను సేకరణ కోసం అర్జి పెట్టుకున్న వ్యక్తులను ఇబ్బందులకు గురి చేయొద్దని కార్యాలయా చుట్టూ తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు.

# అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ- కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి పైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ- ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.

# బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

8మంది ఉపాధ్యక్షులుగా నియామకం

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు- 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి -ట్రెజరర్, మరొకరు జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

# రద్దయిన నోట్లు భారీగా పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలో రద్దయిన పెద్ద నోట్లు- భారీ మొత్తంలో పట్టు-బడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ. 2 కోట్లు- విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# మహిళా ఆర్చర్ చికితకు సిఎం రేవంత్ అభినందన

బంగారు పతకం సాధించేలా శిక్షణకు హామీ

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

మహిళా ఆర్చరీ ఛాంపియన్ చికిత తనిపర్తిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. సోమవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చికిత తనిపర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. కెనడాలో జరిగిన 2025 యూత్ వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం తరపున బంగారు పతకం గెలుచుకున్న తొలి మహిళగా చికిత తనిపర్తి రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో సీఎంను ఆమె కలిశారు. ఒలింపిక్స్‌లో పతకం సాధించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని చికితకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇటీవల చైనాలోని షాంఘైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు- రజత పతకాన్ని ఆమె సాధించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయ రమణారావు, శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, రాజేందర్ రావు తదితరులు చికిత వెంట ఉన్నారు.

# బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

కేందర ఎన్నికల సంఘానికి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణించాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ పక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం స్పెషల్ సర్ డ్రైవ్ చేపట్టింది. ఓటరు జాబితాలను సమగ్రంగా సవరించడానికి, నవీకరించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పక్రియ. సర్ ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన లేదా నియోజకవర్గం మారిన ఓటర్ల పేర్లను తొలగించడం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో ఓటర్లు తమ గుర్తింపు కోసం సర్ ఫారమ్‌తో పాటు- 11 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి అధికారులకు సమర్పించాలి. ఈ 11 గుర్తింపు పత్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ వంటి పత్రాలు ఉండగా.. ఇందులో ఆధార్ కార్డును చేర్చలేదు ఎన్నికల సంఘం. గుర్తింపు పత్రాల్లో ఈసీ ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్ పక్రియలో ఆధార్ కార్డును 12వ గుర్తింపు పత్రంగా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని ఆదేశించింది. అయితే.. ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా పనిచేయదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఓటర్లు సమర్పించిన ఆధార్ కార్డులు నకిలీవి కాదని నిర్ధారించుకోవడానికి వాటి వాస్తవికతను ఈపీ పరిశీలించవచ్చని పేర్కొంది. అక్రమ వలసదారులను ఓటర్ల జాబితాలో చేర్చాలని ఎవరూ పోల్స్ సంస్థను కోరుకోవడం లేదని కూడా స్పష్టం చేసింది. గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు సర్ డ్రైవ్‌లో ఓటర్ల నుంచి ఆధార్ కార్డులను స్వీకరించనందుకు అధికారులకు జారీ చేసిన షో-కాజ్ నోటీ-సులపై సుప్రీంకోర్టు ఈసీఐ నుంచి వివరణ కోరింది. ఈసీఐ తరపున వాదించిన సీనియర్ న్యాయవాది రాకేష్ ద్వివేది మాట్లాడుతూ.. ఆధార్ సమర్పించకుండాఈసీని ఎవరినీ నిరోధించలేదని తెలిపారు. ఎక్కడైనా తప్పు జరిగిందో తెలుసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం ఈ పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.


# రద్దయిన నోట్లు భారీగా పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలో రద్దయిన పెద్ద నోట్లు- భారీ మొత్తంలో పట్టు-బడ్డాయి. నారాయణగూడ శాంతి థియేటర్ ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్ వద్ద ఇద్దరిని, వాటర్ వర్క్స్ కార్యాలయం వద్ద ఇద్దరిని ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 3 బ్యాగుల్లో తనిఖీలు చేయగా.. రూ. 2 కోట్లు- విలువ చేసే రద్దయిన రూ.500, రూ.1000 నోట్లను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకున్న పోలీసులు.. తదుపరి విచారణ నిమిత్తం నారాయణగూడ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.


# మావాడు రాజకీయాల్లో వస్తున్నాడు

కొడుకుతో కలిసి ఉల్లి మార్కెట్ సందర్శించిన షర్మిల




**కర్నూలు,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

అవసరమైనప్పుడు తన కుమారుడు రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తాడని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ- అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చేశారు. కర్నూల్ ఉల్లి మార్కెట్ సందర్శించిన సందర్భంలో షర్మిల ఈ వ్యాఖ్యలు చేశారు. క్వింటా ఉల్లి రూ.600 ధర కూడా పలకడం లేదన్న షర్మిల.. గతం సంవత్సరం క్వింటా ఉల్లి రూ. 4500 ఉందని చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా రూ. 1200 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని ప్రభుత్వం చెప్తోందని.. అయితే రైతులు ఆరు వందలకే ఎందుకు అమ్ముకుంటున్నారో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. క్వింటా ఉల్లి రూ. 1200 లకు ఏ ఒక్క రైతు నుంచి కొనుగోలు చేయడం లేదని షర్మిల అన్నారు. ప్రభుత్వం క్వింటా ఉల్లి 2400 రూపాయలకు కొనుగోలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నంకు పాల్పడిన ఇద్దరు ఉల్లి రైతులపై కేసులు పెట్టారని షర్మిల ఎద్దేవా చేశారు. ఇలా ఉండగా, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న షర్మిల, తన కుమారుడు వైఎస్ రాజారెడ్డి సైతం రాజకీయ రంగంలోకి ప్రవేశించనున్నట్లు- ప్రకటించారు. ఈ ప్రకటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించింది. ముఖ్యంగా వైసీపీ పార్టీ మీద ఈ ప్రకటన ప్రభావం బాగానే చూపుతోంది. ఈ ఉదయం కర్నూల్‌లోని ఉల్లి మార్కెట్‌ను షర్మిల తన కుమారుడు రాజారెడ్డితో కలిసి సందర్శించారు. పర్యటనకు ముందు రాజారెడ్డి తన అమ్మమ్మ వైఎస్ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్నారు. ఇది రాజకీయ ప్రవేశానికి సంకేతంగా కనిపిస్తోంది.

# తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం

డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు

అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. తుమ్మిడిహట్టి కోసం సవరించిన డీపీఆర్, ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, మహారాష్ట్రతో చర్చల కోసం షెడ్యూల్ ఖరారు చేయాలని అధికారులకు సూచించారు. నీటిపారుదలశాఖ అధికారులతో ఉత్తమ్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. బ్యారేజీల భద్రత, వినియోగాన్ని నిర్ధరించేందుకు వర్షాకాలం ముందే చర్యలు తీసుకుంటున్నట్లు- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్ని ప్రాజెక్టుల్లో దశలవారీగా పూడికతీతకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఉత్తమ్ సూచించారు.సమ్మక్క- సారక్క ఆనకట్ట విషయంపై ఈ నెల 23న టీఏసీ సమావేం ఏర్పాటు చేయనున్నట్లు- తెలిపారు. నివేదిక సమర్పించడంతోపాటు- ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ కోసం ప్రయత్నించాలని అధికారులకు సూచించారు. పీఎంకేఎస్‌వై పథకం ద్వారా నిధుల కోసం కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణలో ఎన్డీఎస్ఏ నివేదిక ప్రకారం ముందుకెళ్తామని అన్నారు. వరద తగ్గిన వెంటనే ఐఐటీ- లాంటి సంస్థలతో పరీక్షలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పాలమూరు, రంగారెడ్డి, జూరాల, కల్వకుర్తి ప్రాజెక్టులను ప్రాధాన్యంగా పరిగణించాలి. 4 ప్రాజెక్టుల భూ సేకరణ, పునరావాసం, అటవీ అనుమతులు, పెండింగ్ సమస్యలపై దృష్టి సారించాలి. డిండి, ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాక, నక్కలగండి, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. భూసేకరణ వేగవంతం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలి. దేవాదుల ప్రాజెక్టు 3, 6 ప్యాకేజీల పనులు వేగవంతం చేయాలి. తదుపరి కేబినెట్ సమావేశానికి పురోగతి నివేదిక సమర్పించాలి.మరోవైపు ఎస్ఎల్‌బీసీ పనుల కోసం హెలిబోర్న్ సర్వే విషయంపై ఎన్జీఆర్ఐ, హిమాలయన్ హెలీ సర్వీసెస్, జేపీ అసోసియేట్స్ ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృశ్యమాధ్యమ సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ వద్ద 2 హెలిప్యాడ్‌లను సర్వే కోసం ఉపయోగించు కోవచ్చని అధికారులు తెలిపారు. డీజీసీఏ, ఇతర అనుమతుల పక్రియను వేగవంతం చేయాలని ఉత్తమ్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధ్యయనాలు కొనసాగించాలన్నారు.

# పెట్రో కెమికల్స్‌లో మరోమారు మంటలు

**విశాఖపట్నం,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

విశాఖపట్నంలోని ఈస్టిండియా పెట్రో కెమికల్స్(ఈఐపీఎల్)లో ఆదివారం మధ్యాహ్నం పిడుగుపడి మంటలు ఏర్పడిన ట్యాంకర్ పై భాగంలో తాజాగా మరోసారి మంటలు చెలరేగాయి. ఇథనాల్ ట్యాంకర్ పైభాగంలో పెద్ద ఎత్తున మంటలు అలముకున్నాయి. పక్కనే ఉన్న ట్యాంక్‌లకు మంటలు అంటు-కునే అవకాశం ఉన్న తరుణంలో పోర్ట్ అధికారులు ఇండియన్ నేవీ సహకారం కోరారు. నేవీ హెలికాప్టర్ల సాయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఆదివారం మధ్యాహ్నం భారీవర్షం కురవగా 7,500 టన్నుల సామర్థం గల పెట్రోల్ ట్యాంక్‌పై పిడుగు పడింది. దీంతో పైకప్పు పడిపోయి మంటలు చెలరేగాయి. అధికారులు 10 అగ్నిమాపక శకటాలను తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. తాజాగా మరోసారి మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## సంపాదకీయం

# లక్ష్యం చేరని సంపూర్ణ అక్షరాస్యత

ఏ దేశమైనా అక్షరాస్యతను కలిగివుంటేనే అభివృద్ధి చెందుతుంది. దేశంలో నిరక్ష్యరాస్యతను తొలగించిన నాడే పురోగమిస్తుంది. ప్రతి ఏటా సెప్టెంబర్ 8వ తేదీని 'అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అయితే సంపూర్ణ అక్షరాస్యత విషయంలో కేంద్ర,రాష్ట్రాలు ఇంకా పూర్తిస్థాయిలో కృషి చేయడం లేదు. గ్రామాల వారీగా అక్షరాస్యతకు కృషి చేయడం లేదు. నవంబర్ 17, 1965 సంవత్సరంలో యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖ మంత్రుల మహాసభ అనంతరం అక్షరాస్యత దినోత్సవాన్ని ప్రకటించగా 1966 నుండి జరుపుకుంటున్నాం. అక్షరాస్యత అంటే సాంప్రదాయకంగా భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే మనిషి దైనందిన జీవితంలో ఈ రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత అనేది కాదనీ, అక్షరాస్యత అంటే మనిషి గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ఉన్నతమైన జీవనానికి ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. అయితే ప్రపంచంలో కొన్ని దేశాలు వెనుకబడి ఉండడానికి నిరక్షరాస్యత ముఖ్యకారణం. అలా వెనకబడిన దేశాలను ముందుకు తీసుకురావడానికే అక్షరాస్యతను శాతాన్ని పెంచాలి. ఇది పిల్లల్లోనే కాకుండా వయోజన విద్య మీద కూడా కేంద్రీకరించబడింది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుం డటం తప్ప మరోటి కాదు. అనేక రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. గతంలో వయోజన విద్యకు ప్రాధాన్య ఇచ్చేవారు. ఈ మధ్య అది కనిపించడం లేదు. ప్రతి ఒక్కరిని అక్షరాస్యులను చేయాలన్న సంకల్పం యేరకు గ్రామస్థాయిలో సర్వేచేసి పిల్లలను బలవంతంగా స్కూళ్లకు చేర్చారు. అలాగే పనిప్రదేశాల్లో బాలకార్మికులను లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ఏకోపాధ్యాయ పాఠశాలలన పెంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా, కేవలం అక్షరజ్ఞానం కలిగించేలా చూడాలి. ఏటా ఉత్సవాలు జరపడంతో పాటు చేస్తున్న కృషికి అనుగుణంగా అక్షరాస్యత పెరిగిందా లేదా అన్నది బేరీజు వేసుకోవాలి.స్థిరమైన ఆర్థికాభి వృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధిం చాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన 79ఏళ్లు గడుస్తున్నా సంపూర్ణ అక్షరాస్యతను సాధించలేదు. అందరూ చదివినప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుంది. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాధంలో వున్నట్లే చెప్పవచ్చు.ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానిక్కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. ప్రపంచ నిరక్షరాస్యు ల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. స్థిరమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే దేశంలో 80 శాతం అక్షరాస్యత సాధించాల్సిన అవసరం ఉంది. ప్రధానగా విద్యారంగం పట్ల కేంద్ర, రాష్ట్రాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ కేటాయింపును తగ్గించే స్తున్నాయి. జనాభాకు అనుగుణంగా విద్యారంగ అభివృద్ధి జరగడం లేదు. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా..మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా ఈ రంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తు తున్నా పట్టించుకోవడం లేదు.కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక పట్టాలకెక్కడం లేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. ప్రభుత్వ రంగంలో ప్రాథమిక విద్యకు బలమైన పునాదులు పడాలి. అలాగేకార్పోరేట్ దోపిడీని అరికటటాలి. అప్పుడే విద్యారంగం విస్తృతం కాగలదు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యావిధానంలో చదవాలన్న ఆకాంక్ష అమలు కావడం లేదు. విద్యాభివృద్ధిలో కులరహిత హాస్టళ్లు ఉండకూడదు. కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. అయితే ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉండగానే గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, అనేక హాస్టళ్లను కొత్తగా చేప్టటడం వల్ల సమగ్ర విద్యాపథకం అటకెక్కిందనే భావించాలి. సమగ్రమైన విద్యతో పాటు, విద్యార్థి అన్ని రంగాల్లో రాటుదేలేలా విద్యా సంస్కరణలు రావాలి. ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం లక్ష్యంగా ముందుకు సాగాలి. కనీసం పేపర్ చదవగలిగేలా చేయాలి. ఇంటర్‌నెట్ విస్తృతి పెరిగినా ప్రభుత్వ ప్రోత్సాహం దక్కడం లేదు. అయితే గతంతో పోలిస్తే విద్యారంగం లో అనేక విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయి. గురుకులాల ఏర్పాటు వల్ల సామాన్యులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వచ్చింది. దానిని కాదనలేం. అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. గురుకుల విద్యాలయాలు పెరిగాయి. ఒక్కొక్క విద్యార్థిపై ఏటా ఒక లక్ష రూపాయలు వెచ్చిస్తున్నారు. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు లభిస్తున్నాయి. చదువుకుంటే నిరుద్యోగిగా మిగిలిపోతున్న ప్రస్తుత తరుణంలో ఉపాధికి తగ్గ చదువు దక్కేలా చేయాలి.చిత్తశుద్ధి ఉంటే తప్ప విద్యారంగాన్ని మార్చలేం. అందరికీ విద్య అన్నది ప్రాథమిక హక్కుగా ఉన్నా, ఆచరణలో సాధ్యం కావడంలేదు. దీనిని ఆచరణలోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటే తప్ప సంపూర్ణ అక్షరాస్యత సాధ్యం కాదు.

# నేడు ఉపరాష్ట్రపతి ఎన్నిక

**న్యూఢిల్లీ,సెప్టెంబర్8(జై భీమ్ న్యూస్):**

ఉపరాష్ట్రపతి ఎన్నికలకు బిజెపి పక్కా ప్లాన్‌తో సిద్దమయ్యింది. తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఓటేసే అభ్యర్థల జాబితాతో కసరత్తు చేసింది. మంగళవారం ఎన్నక జరగబోతున్న తరుణంలో భాజపా నాయకత్వం ఆ పార్టీ ఎంపీలకోసం ఆదివారం పార్లమెంటు- ఆవరణలోని జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో వర్క్‌షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతోపాటు- భాజపాకు చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలంతా పాల్గొన్నారు. మోదీ సాధారణ ఎంపీ తరహాలో చివరి వరుసలో కూర్చొని సీనియర్ నేతలు చెప్పిన విషయాలను శ్రద్ధగా ఆలకించారు. జీఎస్టీ రేట్లు తగ్గించి సామాన్యులకు ఊరట కల్పించినందుకు ఎంపీలు ఆయన్ను అభినందిస్తూ తీర్మానం చేశారు. ఎంపీల ప్రశంసలను వినమ్రంగా స్వీకరిస్తూ.. తాను కూడా అందరిలానే సాధారణ కార్యకర్తనని ప్రధాని తెలిపారు. సామాజిక మాధ్యమాలను బలంగా ఉపయోగించుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంపై దృష్టి సారించాలని ఎంపీలకు సీనియర్ నేతలు సూచించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఎన్డీయే ఎంపీలను సిద్ధం చేసేందుకు మాక్ పోలింగ్ కూడా భాజపా నిర్వహించనుంది. పరాష్ట్రపతి ఎన్నిక మంగళవారం జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలో ఓటు- వేయాల్సిన పద్ధతిని, పాటించాల్సిన విధివిధానాలను వివరించనున్నారు.

# వాహన కొనుగోలు దారులకు దసరా బొనాంజా

**జీఎస్టీ తగ్గించడంతో ఆగిపోయిన క్రయవిక్రయాలు**
**దసరా నాటికి కొత్త వాహనాల కోసం ఎదురు చూపు**

**ముంబై,ఆగస్ట్8(జై భీమ్ న్యూస్) :**

అధిక ధరలతో ఆందోళన చెందుతున్న సామాన్యులకు కేంద్రం సవరించిన జీఎస్టీ భారం ఊరట కలిగిస్తుంది. కొత్తగా జీఎస్టీ మూడు స్లాబులుగా విభజించారు. పాత విధానంలో ఉన్న 12శాతం, 28శాతం స్లాబులను పూర్తిగా తీసివేస్తూ.. 5శాతం, 18శాతంతో పాటు విలాసవంతమైన వాటిపై 10శాతం జీఎస్టీని చేర్చుతూ కొత్త సంస్కరణలకు కేంద్రం తీసుకువచ్చింది. దీంతో వాహనరంగంలో మార్పులు కానరానున్నాయి. ప్రధానంగా అనేక రకాల వాహనాల ధరలు భారీగా తగ్గనున్నట్లు ఆటో మొబైల్ రంగ విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. నిత్యావసర వస్తులపై పన్నుల భారాన్ని భారీగా తగ్గించింది. ప్రధానంగా హెయిర్ ఆయిల్ షాంపులు, నెయ్యి, చీజ్, నామ్కిన్లు, వంట పాత్రలు, తదితర వాటిపై ఉన్న 12శాతం, 18శాతం జీఎస్టీని తగ్గించి 5శాతం జీఎస్టీ స్లాబులో చేర్చారు. అలాగే ఆరోగ్య జీవిత బీమాలపై గతంలో 18శాతం ఉన్న జీఎస్టీని పూర్తిగా తొలిగించి జీరో జీఎస్టీగా మార్చటం కూడా ప్రజలకు ఊరట కలిగించేవే. అలాగే ఆరోగ్యానికి సంబంధించిన దయాగ్నస్టిక్ కిట్లు-, గ్లూకోమీటర్లు కళ్లద్దాలు కూడా జీరో జీఎస్టీ పరిధిలోకి రావటం మధ్య తరగతి ప్రజలకు భారీ ఊరటగా చెబుతున్నారు. అలాగే విద్యకు సంబంధించిన మ్యాప్‌లు, పుస్తకాలు, క్రేయాన్‌లు, ఎరేజర్‌లు తదితర విద్య, విద్యార్థులకు సంబంధించిన వాటిపై గతంలో ఉన్న 5శాతం 12 శాతం జీఎస్టీని పూర్తిగా తొలగించి, జీరో జీఎస్టీ పరిధిలోకి తీసుకుని రావటం పేద విద్యార్థులకు ఊరట కలిగించే అంశం. ఇక వీటితోపాటు- అనేక ఎలక్ట్రిక్రల్ ఉత్పత్తులతో పాటు- ఇతర నిత్యావసర వస్తువులపై జారీగా జీఎస్టీ తగ్గింపులు చేస్తుండటంతో 22వ తేదీ కోసం కొనుగోళు దారులు ఎదురు చూస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్త జీఎస్టీ టారిఫ్‌లను ప్రకటించటంతో వాహనరంగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నెల 22వ తేదీ నుంచి అనేక వస్తువులు, వాహనాలపై జీఎస్టీ భారం భారీగా తగ్గుతుండటంతో ప్రజలు ఎంతమేరకు తగ్గుతాయో అని ఎదురు చూస్తున్నారు. కొనుగోళ్లను మరో రెండు వారాలు వాయిదా వేసుకుంటున్నారు. రానున్నది దసరా సీజన్ కావడంతో వాహనాలు కొనుగోలు చేయడం ఆనవాయితీ. అయితే దసరాకు కొనే వాళ్లంతా కొత్త బుకింగ్‌లు వాయిదా వేసుకున్నారు. 22 తరవాతనే వారు ప్లాన్ చేసుకుంటున్నారు. సెకండ్ హ్యాండ్ వాహనాల కొనుగోలుపై కూడా ప్రభావం కనపడనుంది. వీటితోపాటు- వ్యవసాయరంగానికి సంబంధించిన ట్రాక్టర్లు, పురుగు మందులు, నీటిపారుదల శాఖకు సంబంధించిన మోటార్లు, విద్యకు సంబంధించిన పుస్తకాలు, ఇతర వాటిపై కూడా జీఎస్టీ తగ్గింపు ప్రభావం ఉండనుంది. ఈ క్రమంలో 22వ తేదీ వరకు కొనుగోళ్లు నెమ్మదించే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. దీంతో ప్రస్తుత కొనుగోళ్లు తగ్గి మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది. దసరాకు పది రోజుల ముందు సెప్టెంబరు 22వ తేదీ నుంచే తగ్గించిన కొత్త జీఎస్టీ అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. ప్రధానంగా జీఎస్టీల తగ్గింపు ప్రభావం వాహన మార్కెట్‌పై తీవ్రంగా కనిపించనుంది. సెప్టెంబరు 3న కొత్త జీఎస్టీ శ్లాబులను ప్రకటించటంతో వాహనాలు కొనుగోలు చేయాలనుకునేవారు ఆలోచనలో పడ్డారు. కొత్త జీఎస్టీలో 28శాతం నుంచి 18శాతానికి వాహనాలపై జీఎస్టీని తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుతుండటంతో వాహనాలు కొనుగోలు చేసేవారు మరో రెండువారాలు నిరీక్షించేందుకు సిద్ధమయ్యారు. మధ్యతరగతి ప్రజలు అధికంగా వినియోగించే 350 సీసీలోపు బైకులపై జీఎస్టీని ప్రభుత్వం 28శాతం నుంచి 18శాతానికి తగ్గించింది. పదిశాతం జీఎస్టీ తగ్గుదలతో భారీగా ధరల్లో మార్పు కనిపిస్తుంది. అలాగే 100 సీసీ, అపై సామర్థం ఉన్న బైకుల ధర రూ.1 లక్షకు పైగా ఉన్నాయి. ఇక ఇటీ-వల ఎక్కువ క్రేజీ ఉన్న ఎలక్ట్రిక్రల్ బైక్‌ల ధర రూ.30 వేల నుంచి రూ.లక్షకుపైగా ఉన్నాయి. వీటిపై కూడా 10శాతం జీఎస్టీ తగ్గుదల ఉంది. ఈ లెక్కన ద్విచక్రవాహనాలపై కనిష్టంగా రూ. 6 వేల నుంచి గరిష్టంగా సుమారు రూ.12.50 కోట్ల వరకు ధరలు తగ్గనున్నాయి. దీంతో ప్రతీనెల బైకులపై గరిష్టంగా సుమారు రూ 12.50కోట్ల వరకు వినియోగదారులకు పన్ను తగ్గింపుతో లబ్దిచేకూరే అవకాశం ఉంది. అలాగే డీజిల్, పెట్రోల్, ఎలక్ట్రిక్రల్ కార్లపై కూడా జీఎస్టీ ప్రభావం తీవ్రంగానే ఉంది. కార్లపై కూడా 28శాతం జీఎస్టీని 18శాతానికి తగ్గించారు. 10శాతం జీఎస్టీ తగ్గుదలతో కార్లపై కనిష్ఠంగా రూ.90వేల నుంచి రూ.1.50లక్షల వరకు ధరలు తగ్గనున్నాయి. ఈ లెక్కన కార్లపై నెలకు రూ. 6 కోట్లు- నుంచి రూ.15కోట్ల వరకు జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు లబ్ధిచేకూరే అవకాశం ఉందని అంచనా. మొత్తంగా జీఎస్టీ తగ్గింపుతో ప్రతిఏటా బైకులు, కార్ల కొనుగోళ్లపై సుమారుగా రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వినియోగదారులపై జీఎస్టీ భారం తగ్గనుంది. కేంద్రం ప్రకటనతో ప్రస్తుతం షోరూముల్లో బుకింగ్‌లు భారీగా తగ్గిపోయాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారు మరో రెండు వారాలు ఆగితే తగ్గింపు ధర లభిస్తుందనే ఆశతో ఉన్నారు. అయితే వాహనాలు కొనుగోలుదారులను ఆకర్షించేందుకు షోరూమ్ నిర్వాహకులు కొత్త ఆఫర్లను ప్రకటిస్తున్నారు. ముందుస్తుగా బుకింగ్ చేసుకుని 22వ తేదీ తర్వాతే డెలివరీ చేసుకోవచ్చునని ప్రకటిస్తున్నారు. కొన్ని కంపెనీలు 22వ తేదీ నాటికి వర్తించే జీఎస్టీనే తీసుకుంటామని హామీ ఇస్తున్నారు.మరోవైపు సెకండ్ హ్యాండ్ వాహనాలపై కూడా జీఎస్టీ తగ్గింపు తీవ్ర ప్రభావం చూపనుంది. ట్రాక్టర్లతో వ్యవసాయ సంబంధిత యంత్రాలపై భారీగా తగ్గింపులు రానున్నాయి. దీంతో పాటు- పురుగుల మందులపై కూడా జీఎస్టీని 5శాతానికి కుదించారు. దీంతో రైతులకు పురుగుల మందులపై భారీగా లబ్ధిచేకూరనుంది.

# భారత్ ఫస్ట్ మా నినాదం

**ఎన్డీఏ కూటమి అభ్యర్థికే మా ఓటు**
**కూటమిలో ఉంటూ ఇతరకు ఓటెలా వేస్తాం**
**ఉపరాష్ట్రపతి అయినా..మరే ఎన్నికైనా ఒకే నిర్ణయం**
**హిందీ నేర్చుకోవడంలో తప్పలేదు...**
**విద్యార్థులు ఎన్ని భాషలైనా నేర్చుకోవచ్చు**
**ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ లో మంత్రి లోకేశ్**

**అమరావతి,సెప్టెంబర్8(జై భీమ్ న్యూస్):**

తమ పార్టీ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి ఎల్లప్పుడూ మద్దతు చేస్తుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాబోయే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కి తమ మద్దతు ఉంటుందన్నారు. టీడీపీ ఎన్డీఏలో చేరిందని, మేము ఈ కూటమికి నిబద్ధతతో మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2025కు ఆంధ్రప్రదేశ్ మంత్రి, యువ నేత నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిగిన కీలక ప్రశ్నలకు లోకేష్ స్పష్టమైన సమాధానం చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్డీఏ అభ్యర్థిని మేము సపోర్ట్ చేస్తామని అన్నారు. సరైన సమయం, సరైన స్థలం, సరైన నాయకత్వం అన్నీ కలిస్తేనే గొప్ప మార్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అది ఉపరాష్ట్రపతి ఎన్నికలైనా, ఇతర ఎన్నికలైనా మా స్టాండ్ క్లియర్‌గా ఎన్డీఏ అభ్యర్థికే ఉన్నట్లు- తెలిపారు. ఎన్డీఏ మొదట తమ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత, తన ఎంపీలతో కలిసి ఢిల్లీలో సీపీ రాధాకృష్ణన్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు- లోకేష్ గుర్తు చేశారు. కానీ ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరుని తర్వాత ప్రకటించిందని అన్నారు. అప్పటికే టీడీపీ మద్దతు సీపీఆర్‌కు ప్రకటించినట్లు- చెప్పారు. మేము సీపీఆర్‌కి సపోర్ట్ చేస్తున్నామని వాళ్లకు తెలుసు. అయినా, వాళ్లు కావాలనే పొలిటికల్ గేమ్ ఆడుతున్నారని, అలాంటి రాజకీయాలకు మేము లొంగమని లోకేష్ స్పష్టం చేశారు. ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యక్తి. తెలుగు వ్యక్తికి మీరు ప్రాధాన్యత ఇస్తారా లేదా జాతీయ రాజకీయాలా అని అడిగినప్పుడు, లోకేష్ టీడీపీ స్లోగన్.. భారత్ ఫస్ట్ అని పేర్కొన్నారు. మా ఎజెండా భారత్ ఫస్ట్. ఇది చాలా క్లియర్. దేశాన్ని ముందుండి నడిపించే నాయకత్వానికి మేము సపోర్ట్ చేస్తామన్నారు. మోదీ నాయకత్వానికి 100 శాతం మద్దతు ఇస్తామని, ఉపరాష్ట్రపతి ఎన్నికల వల్ల మా ఫోకస్ మారదని లోకేష్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లోకి వస్తారా అని ప్రశ్నించినప్పుడు..లోకేష్ చంద్రబాబు నాయుడు లక్ష్యాన్ని వివరించారు. చంద్రబాబు రెండు కళ్లూ ఆంధ్రప్రదేశ్‌పైనే ఉన్నాయని, ఆయన లక్ష్యం ఒకటే. ఆంధ్రప్రదేశ్‌ని నంబర్ వన్ రాష్ట్రంగా మార్చడం. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. మేము గల్లీ లీడర్స్, ఢిల్లీ లీడర్స్ కాదన్నారు. మాకు గల్లీ పొలిటిక్స్ ఇష్టం. మా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా గోల్ అని రూమర్స్‌కి ఫుల్‌స్టాప్ పెట్టారు. 2029 ఎన్నికల వరకు మేము ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతు ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానాన్ని నారా లోకేశ్ సమర్థించారు. నూతన జాతీయ విద్యావిధానంలో మూడు భాషలు నేర్చుకోవాలని చెబుతున్నప్పటికీ ఎక్కడా హిందీ తప్పనిసరి అని చెప్పలేదని అన్నారు. 'నేను దిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాను. మాతృభాషలో బోధనపై దృష్టిపెట్టాలని ఆయన స్పష్టంగా చెప్పారు. ఒక భారతీయుడిగా మాతృభాష ప్రాధాన్యం నాకు తెలుసు. అలాగే హిందీ నేర్చుకోవడం ఎంత ముఖ్యమో తెలుసు' అని వ్యాఖ్యానించారు. తన సొంత అనుభవాన్ని లోకేశ్ వివరిస్తూ తాను కూడా మూడు భాషలు నేర్చుకున్నానని వెల్లడించారు. 'నేను మూడు భాషలు నేర్చుకున్న విద్యార్థిని. నా కుమారుడు కూడా అదే పని చేస్తున్నారు. ఇవాళ పిల్లలు ఐదు భాషలు నేర్చుకుంటున్నారు. జర్మన్, జపనీస్ ఇలా ఎన్నో భాషలు ఉన్నాయి. అవి నేర్చుకుంటే ఆ దేశాల్లో పని చేయడానికి వీలవుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాల్లో కూడా దక్షిణాది భాషలు నేర్చుకోవాలా? అని ప్రశ్నించగా 'ఎందుకు నేర్చుకోకూడదు? ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు ప్రాంతాల్లో ఒడియా, తమిళ్, కన్నడ మాధ్యమాల్లో బోధించమని ఆదేశాలు జారీ చేస్తున్నాం. పిల్లలు తాము కోరుకునే భాష నేర్చుకోవాలి. రాజకీయ నిర్ణయాల ఆధారంగా అది జరగకూడదు' అని పేర్కొన్నారు.

# క్రీడలను విస్మరించిన కార్పోరేట్ స్కూళ్లు

**ఇరుకు గదుల్లో బోధనతో మానసిక ఒత్తిడి**

**హైదరాబాద్,సెప్టెంబర్8(జై భీమ్ న్యూస్):**

పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. క్రీడలకు అవకాశం లేకుండా చదువులు కొనసాగుతున్నాయి. పైరవీలుచేసి అనుమతులు తెచ్చుకుంటున్న కార్పోరేట్ విద్యాసంస్థలు అపార్ట్‌మెంట్ లాంటి గదుల్లో చదువులు కొనసాగిస్తూ, క్రీడలను విస్మరించాయి. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్స హించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలు లేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే క్రీడాకారులకు ఉద్యోగాల్లో 2శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే తల్లిదండ్రులు ఆలోచిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు క్రీడా సాంస్కృతిక కళల పట్ల ఆసక్తి చూపించడం లేదు. దానికి కారణాలు కూడా లేకపోలేదు. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాలూ ఉన్నాయి. విద్యా సంస్థలు సైతం వీటిని ప్రోత్సహించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. నిజమైన క్రీడాకారులకు రిజర్వేషన్ల ఫలాలు దక్కేలా అన్ని శాఖలు సమిష్టి కృషి చెయ్యాలి. ఈ ఫలితాలు పొందిన క్రీడాకారులు భావి క్రీడాకారులను ప్రోత్సహించాలి. అలాగే ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు.

# బీజేపీ తెలంగాణ కమిటీ ప్రకటన

**8మంది ఉపాధ్యక్షులుగా నియామకం**

హైదరాబాద్ : బీజేపీ తెలంగాణ కమిటీని ప్రకటించింది. 8 మందికి వైస్ ప్రెసిడెంట్లుగా..ముగ్గురికి ప్రధాన కార్యదర్శులుగా అవకాశం ఇచ్చింది. వీరితో పాటు- 8 మందిని కార్యదర్శులుగా నియమించింది. ఒకరికి -ట్రెజరర్, మరొకరు జాయింట్ -ట్రెజరర్ గా నియమించింది. వైస్ ప్రెసిడెంట్లుగా బూరనర్సయ్య గౌడ్, కాశం వెంకటేశ్వర్లు యాదవ్, బండారి శాంతి కుమార్, జయశ్రీ, కొల్లి మాధవి, గోపి, రాఘునాథ్ రావు, బండ కార్తీక రెడ్డిలను నియమించారు. ఇక ముగ్గురు గౌతమ్ రావు, తూళ్ల వీరేందర్ గౌడ్, వేముల అశోక్ లను ప్రధాన కార్యదర్శులుగా నియమించింది. బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలిగా మేకల శిల్పా రెడ్డి, యువ మోర్చ అధ్యక్షురాలిగా గణేశ్ కుండె, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా బస్వాపురం లక్ష్మీనర్సింహా, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా క్రాంతి కిరణ్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా నేనావత్ రవి నాయక్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా గంధమల్ల ఆనంద్ గౌడ్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా సర్దార్ జగన్మోహన్ సింగ్ ను నియమించింది.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఈ నెల 13న జాతీయ మెగాలోక్ అదాలత్

**రాజీయే రాజమార్గం**
**లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఈ నెల 13వ తేదీన జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపినారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా



తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని పోలీస్ కమిషనర్ తెలియజేయడం జరిగింది.

# వినతులను సత్వరమే పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**136 ఫిర్యాదుల స్వీకరణ**
**ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా**

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులను కలెక్టర్ స్వయంగా స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా శాఖల అధికారులకు అందజేశారు. నేటి ప్రజావాణి కార్యక్రమానికి 136 ఫిర్యాదులు రాగా, అధికంగా రెవెన్యూ సమస్యలు 60, జిడబ్ల్యు ఎంసీ 21, విద్యాశాఖ 11, సహాకార శాఖ 9, గృహ నిర్మాణ శాఖ 7, వైద్య ఆరోగ్య శాఖ, ఉపాధి కల్పన శాఖలకు 3 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించిన 22 ఫిర్యాదులు వచ్చాయి. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, మానవతా దృక్పథంతో పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదుదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, హౌసింగ్ పీడీ గణపతి, డిసిఓ రాజమణి, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఆర్సివో అపర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దార్లు, విభాగాల పర్యవేక్షకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు 150 హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలను అందజేశారు. ప్రజలు వినతి పత్రం అందజేస్తూ తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరిస్తూ ప్రజలు తమ సమస్యలను చెప్పగా కలెక్టర్ ఓపిగ్గా వింటూ సమాధానం ఇచ్చారు. వినతి పత్రం స్వీకరించిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 150 వినతులను ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, డి.ఆర్డి.వో మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సి.పి.ఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఫిర్యాదుకు వెనుకాడని సామాన్యులు

**హైడ్రా ప్రజావాణిలో 36 ఫిర్యాదులు**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

పార్కులు, రహదారులు, చెరువులు.. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల కబ్జా విషయంలో ఫిర్యాదు చేయడానికి సామాన్యులు కూడా వెనుకాడడంలేదు. అర్థబలం, రాజకీయ అండదండలున్నవారని మనకెందుకు అనుకోవడంలేదు. పార్కులు కబ్జా అవుతున్నా.., తామెల్లేందుకు వీలు లేకుండా రహదారులు ఆక్రమణలకు గురౌతున్నా ఊరుకోవడంలేదు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణిలో మొత్తం 36 ఫిర్యాదులు అందాయి. పార్కు స్థలాన్ని ఇష్టానుసారం వినియోగిస్తున్నారని.. చెరువుల్లోకి మురుగు నీరు చేరడంతో తమ నివాసాలు ముంపునకు గురౌతున్నాయని ఫిర్యాదులందాయి. రహదారులు, పార్కులు కబ్జా కాకుండా చూడాలని పలువురు ఫిర్యాదులు అందజేశారు. నాలాలపై అక్రమ కట్టడాలున్నాయని.. ఆఖరకు విద్యుత్ హై టెన్షన్ వైర్ల కింద కూడా నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు పేర్కొన్నారు. తమ ఇంటికి దారి బంద్ చేశామని ఒకరు, రోడ్డును ఆక్రమించేశారని మరొకరు ఫిర్యాదులు చేశారు. పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కళ్ల ముందే కబ్జాలకు గురి అవుతున్నాయని వాపోయారు. ఇలా వచ్చిన ఫిర్యాదులను హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ పరిశీలించారు. ఫిర్యాదుదారుల సమక్షంలోనే గతంలో ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో గూగుల్, శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా వివరించి.. సంబంధిత అధికారులకు ఆ సమస్యల పరిష్కార బాధ్యతలను అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా..**

పటాన్‌చెరులోని ఏపీఆర్ ప్రవీణ్ లగ్జారియాలోని పార్కు స్థలంలో రాత్రికి రాత్రి గుడి కట్టేస్తున్నారంటూ హైడ్రా ప్రజావాణిలో అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇదేమని అడిగితే దాడికి దిగారని వాపోయారు. దాదాపు 39 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న లే ఔట్‌లో 500ల వరకూ విల్లాలుండగా.. ఇందులోని పార్కుకు కేటాయించిన స్థలంలో గుడి కడుతున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారంలోని చిన్న బంధం చెరువును ఇరువైపుల నుంచి కబ్జాలు చేసేస్తున్నారని.. చెరువులోని నీళ్లన్నీ కిందకు వదిలేస్తున్నారని గాజులరామారం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదుచేశారు. చెరువు వాస్తవ విస్తీర్ణం ఎంతనేది నిర్ణయించి ఫెన్సింగ్ వేయాలని కోరారు. ఇప్పుడే నీళ్లన్నీ కిందకు వదిలేస్తే.. వేసవిలో భూగర్భజలాలు అడుగంటి బోర్లు




ఎండిపోతాయని వాపోయారు. రాజేంద్రనగర్ మండలం బండ్లగూడ విలేజ్‌లోని పీ అండ్ టీ కాలనీలో అర ఎకరం పార్కు కబ్జాకు గురి అవుతోందని ఆకాలనీ నివాసితులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీలోని గండిపేట మండలం గంధంగూడ గ్రామంలోని 3.28 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతోందని పలువురు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మాచ బొల్లారం గ్రామంలోని ముతుకుల కుంట నీటి విస్తీర్ణం రోజురోజుకూ పెరిగిపోతోందని.. 4.62 ఎకరాల చెరువు కాస్త 12 ఎకరాలు దాటిపోయిందని అక్కడి నివాసితులు వాపోయారు. తూములు బంద్ చేసి, అలుగును కూడా పెంచేశారంటూ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుమతి పొందిన లే ఔట్‌లు నీట మునుగుతున్నాయని వాపోయారు.

# 13వ తారీకు నాడు ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమావేశం విజయవంతం చెయ్యాలి



**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

ఉమ్మడి ఈరోజు 12 గంటలకు కాకతీయ యూనివర్సిటీ నందు ,యూనివర్సిటీ ఎం.ఈ.ఎఫ్ అధ్యక్షులు ప్రొఫెసర్ పోడేటి శ్రీనివాస్ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. 13 - 9 - 2025 రోజున 12 గంటలకు ఎం.ఈ.ఎఫ్ ఉమ్మడి జిల్లా ఉద్యోగస్తుల సమస్యలపై సమావేశము జరుగుతుంది . ఈ కార్యక్రమానికి ఎం.ఇ.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంద దేవేందర్ ప్రసాద్ మాదిగ. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లె పాక వెంకన్న మాదిగ. రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చేబర్తి యాదగిరి మాదిగలు విచ్చేస్తున్నారు. యూనివర్సిటీలో పనిచేస్తున్నటువంటి మాదిగా ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.ఈ.ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి బొడ్డు దయాకర్ మాదిగ,ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు కుమ్మరి రాజయ్య మాదిగ, జిల్లా అధ్యక్షులు మంద.రాజు మాదిగ,జిల్లా జనరల్ సెక్రటరీ తోట శ్రీనివాస్ మాదిగ, యూనివర్సిటీ జనరల్ సెక్రటరీ సుజాత మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బొక్క మొగిలి మాదిగ, యూనివర్సిటీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# రేపు కే.యూలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ ఆధ్వర్యంలో రెండవ అవగాహన సదస్సు

**జై భీమ్ న్యూస్ కే యూ క్యాంపస్**

కాకతీయ విశ్వవిద్యాలయం ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ (ఐపీఆర్) అద్వర్యం లో, సెప్టెంబర్ 9 (మంగళవారం), ఉదయం 11.00 గంటలకు పరిపాలన భవన ప్రాంగణం లోని సెనెట్ హాల్ లో "ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ పై రెండవ అవగాహనా" కార్యక్రమం నిర్వహిస్తునట్టు విశ్వవిద్యాలయ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ సెల్ నోడల్ ఆఫీసర్ ఆచార్య ఎన్. ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిదిగా, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం గౌరవ అతిది గా హాజరు అవుతారని, హైదరాబాద్ ఐ.ఐ.సి.టి. సీనియర్ సైంటిస్ట్ లు డాక్టర్ సంజిబ్ పాల్, డాక్టర్ గుర్రపు రాజు విస్తృత ఉపన్యాసం చేస్తారని డాక్టర్ డాక్టర్ ప్రసాద్ వెల్లడించారు, ఈ కార్యక్రమానికి బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరు కావాలని కోరారు.

# రేపు కే.యూలో ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

సెప్టెంబర్ 9 "ప్రజాకవి కాళోజి నారాయణ రావు జయంతి" ని పురస్కరించుకొని విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో ఉదయం 10.30 నిమిషాలకు కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం సర్కులర్ విడుదల చేశారు.

# కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన చికిత తానిపర్తి



**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

వచ్చే ఒలింపిక్స్‌లో పోటీ పడేలా ప్రభుత్వ తరఫున పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత ముఖ్యమంత్రిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌తో పాటు చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకం సాధించిన చికితను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అభినందించారు. ఒలంపిక్స్ లక్ష్యంగా సాధన చేయాలని, అందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండదండలు అందిస్తుందని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ టి. భానుప్రసాద్ , ఎమ్మెల్యే విజయ రమణా రావు , తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనారెడ్డి, ఇతర ప్రతినిధులు ఉన్నారు.

# పింగిళి కళాశాల నుండి రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం పొందిన అధ్యాపకులకు అభినందన సన్మానోత్సవం!ప్రొఫెసర్ బి చంద్రమౌళి

**పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి) హనుమకొండ కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్‌లు**



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

డా. ఎం .అరుణ,డా. ఎం. ప్రశాంతి లకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ స్వీకరించిన సందర్భంగా కళాశాలలో అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది .స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్ట్ నెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షత వహించి మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులైన డా.అరుణ, డా.ప్రశాంతి లకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రావడం కళాశాలకు ఎంతో గర్వకారణమని, వారు ఇరువురు కళాశాలకు, విద్యా వ్యవస్థ కు చేసిన సేవలు సర్వదా ప్రశంసనీయమని అన్నారు. క్రమశిక్షణ, అంకితభావంతో విద్యార్థుల శ్రేయస్సు కోసం పాటుపడిన అధ్యాపకులందరు ఉత్తమ అధ్యాపకులుగా మారుతారని అన్నారు.కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులైన సన్మాన గ్రహీతలు డా. అరుణ,డా.ప్రశాంతి ఈ సందర్భంగా మాట్లాడుతూ తాము విద్యాభ్యాస దశనుండే చదువు పట్ల ఆసక్తి,క్రమశిక్షణ, ఉన్నతంగా ఎదగాలనే లక్ష్యం తమను ముందుకు నడిపించాయని, ముఖ్యంగా తాము ఈ కళాశాలలో పనిచేస్తూ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం పొందడం చాలా ఆనందాన్ని,సంతోషాన్ని కలిగించిందనీ, తమకు విద్యా బోధనలోనే సంతృప్తి కలిగిందనీ, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కారం రావడంలో సహకరించిన ప్రధానాచార్యులకు, బోధన,బోధనేతర సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నామనీ అన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. జి.సుహాసిని, స్టాఫ్ క్లబ్ ప్రతినిధి డా. లకన్ సింగ్,స్టాఫ్ క్లబ్ సభ్యులు,వివిధ విభాగాల అధిపతులు,అధ్యాపకులు సన్మానగ్రహీతలను అభినందిస్తూ మాట్లాడారు.కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు.తదనంతరం రాష్ట్ర ఉత్తమ అధ్యాపక పురస్కార గ్రహీతలను శాలువ, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు .కార్యక్రమానికి వ్యాఖ్యాతగా కళాశాల అధ్యాపకులు డా. సామ్యూల్ ప్రవీణ్ కుమార్ వ్యవహరించగా, డా. జె.లకన్ సింగ్ వందనసమర్పణ చేశారు.

# అక్రమ కేసులపై న్యాయస్థానాల్లో పోరాడుదాం

**బీ.ఆర్.ఎస్ శ్రేణులకు లీగల్ సెల్ అండగా ఉంటుంది**

**మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు**



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీ ఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్య%శీ% వినయ్ భాస్కర్ తో, బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ హనుమకొండ వరంగల్ జిల్లా బాధ్యులతో సోమవారం రోజున కేటీఆర్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో యూరియా కోసం, కాళేశ్వరం పై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలపై, బీసీ 42 శాతం రిజర్వేషన్ల కోసం హనుమకొండ చౌరస్తాలో ధర్నా నిర్వహించిన నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసులు నమోదు చేశారని లీగల్ సెల్ బృందం ఈ సందర్భంగా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వారితో కేటీఆర్ మాట్లాడుతూ... గులాబీ శ్రేణుల పక్షాన ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ పోరాడుతుందని అన్నారు. అక్రమ కేసులకు భయపడబోమని, బీఆర్ఎస్ శ్రేణులకు ఉద్యమాలు కొత్త కావని తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ప్రజల తరఫున పోరాడుతామని, వారి హక్కుల సాధన కోసం నినదిస్తామని పునరుద్ఘాటించారు. వినయ్ అన్నకు కేసులు, ఉద్యమాలు కొత్త కావని, ప్రతినిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతున్నారని కొనియాడారు. బీఆర్ఎస్ హనుమకొండ, వరంగల్ జిల్లా లీగల్ సెల్ సైతం అద్భుతంగా పనిచేస్తుందని అన్నారు. పార్టీ శ్రేణుల పక్షాన, పేదల పక్షాన లీగల్ సెల్ పోరాడుతుందని తెలిపారు. కాగా లీగల్ సెల్ బాధ్యులు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, వినోద్ కుమార్ కే.టీ.ఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలో తొలి ఓటు వేయనున్న మోడీ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్) :**

ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక మంగళవారం నాడు జరగనుంది. ఈ ఎన్నికలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేయనున్నారు. పంజాబ్, హర్యానా ఎంపీలతో కలిసి ప్రధాని తన ఓటు-హక్కును వినియోగించుకుంటారని పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, రామ్మోహన్ నాయుడు, శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండేలను ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ఎలక్షన్ ఏజెంట్లుగా నియమించారు. మంగళవారం ఉదయం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీయే ఎంపీలకు సోమవారం రాత్రి డిన్నర్ ఇచ్చారు. ఓటింగ్ సందర్భంగా ఎంపీల మధ్య పూర్తి సమన్వయం, ఐక్యతకు ఈ తరహా విందు సమావేశాలు ఎంతో ఉపకరిస్తుంటాయని ఎన్డీయే సీనియర్ నేత ఒకరు తెలిపారు. తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ఎన్డీయే భాగస్వాముల నుంచి పూర్తి మద్దతు ఉందని చెప్పారు.

# టోల్ ప్లాజా వద్ద కంటైనర్ దగ్ధం

**నిజామాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

జిల్లాలోని ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద కంటైనర్ లారీ ప్రమాదవశాత్తు దగ్ధమైంది. డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు రావడంతో ఈ ప్రమాదం సంభవించింది. మంటలు భారీగా ఎగసిపడ్డాయి. వాటిని ఆర్పేందుకు టోల్ ప్లాజా సిబ్బంది ప్రయత్నించారు. అనంతరం సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. కం-టైనర్ హైదరాబాద్ నుంచి నాగపుర్‌కు పార్సిల్స్ తీసుకెళ్తున్నట్లు- గుర్తించారు.

# జెడ్పీటీసీ,ఎంపీటీసీ స్థానాల తుది ఓటరు జాబితాను ఈ నెల 10న వెలువరించడం జరుగుతుంది

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**జై భీమ్ న్యూస్ వరంగల్**

సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే ఓటరు జాబితా ప్రదర్శన చేయడం జరిగిందని అన్నారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 10వ తుది జాబితా వెలువరిస్తామని సూచించారు. మండల స్థాయిలో నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కూడా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరడం జరిగిందన్నారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్తు సి.ఈ. ఓ రామిరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు. తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**పి.డి.ఎస్.యూ డిమాండ్.. సంక్షేమ హాస్టల్స్ డేట్ బిల్లులను విడుదల చేయాలి**

**వరంగల్ జిల్లా కలెక్టర్‌కి వినతి**

**జై భీమ్ న్యూస్ వరంగల్**




ఈ రోజు పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని,అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనల పై న్యాయవిచారణ జరపాలని,అలాగే విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని,మెస్ కాస్మొటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని,సంక్షేమ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న డేట్ బిల్లులను విడుదల చేసి,బి.పి.ఈ.డి కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వరంగల్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుర్రం అజయ్, మర్రి మహేష్ మాట్లాడుతూ.....తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పి మాట తప్పిందని,బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, గురుకులాలలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ జరిగి మరణిస్తున్న విద్యార్థులకు న్యాయ విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు.నాణ్యమైన ఆహారాన్ని అందించకుండా ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు.కాస్మొటిక్ చార్జీలు,సంక్షేమ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న డేట్ బిల్లులు విడుదల చేయడం లేదని ధ్వజమెత్తారు.బీపీఈడీ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ఫైనల్ ఇయర్ అయిపోయిన తర్వాత సర్టిఫికెట్లు ఇవ్వమంటే పెండింగ్లో ఉన్న ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ఆయా కళాశాల యాజమాన్యాలు ప్రిన్సిపల్స్ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్లు విడుదల చేయాలని,విద్యార్థులకు ఉచితంగా బస్ పాస్ లు ఇవ్వాలని,కార్పొరేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు.ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం స్పందించని యెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు రాజేష్, రాంబాబు,శ్యామ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం" భూపాలపల్లి జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి, జై భీమ్ న్యూస్**

భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ప్రజల నుండి 15 వినతిపత్రాలను స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామని పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# భారీగా గంజాయి పట్టివేత

**214.370 కిలోల గంజాయి ప్యాకెట్లు, కారు స్వాధీనం**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండలంలోని చింతకుంట క్రాస్ సమీపంలో రోడ్డు వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఐనవోలు పోలీసులు సోమవారం 1,07,18,500 విలువ గల గంజాయిని కారు లో తరలిస్తుండగా పట్టుకున్నారు. మామూనూరు ఏసీపీ వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం.... స్థానిక ఎస్సై పస్తం శ్రీనివాస్ వాహనాలు చేస్తుండగా మహారాష్ట్ర కు చెందిన శివాసింగ్ కారులో ఖమ్మం నుంచి వస్తున్నాడు.ఈ నేపథ్యంలో పోలీసులను చుసిన అయన కారు వెనక్కు తిప్పేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు కారును అపి తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితుడిని విచారించాగా గంజాయిని తరలిస్తున్నట్లు ఒప్పుకున్నాడు.పట్టుబడిన గంజాయి 214.370 కిలోలతో పాటు మూడు సెల్ ఫోన్లు,కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏసీపీ తెలిపారు.గంజాయి పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన ఎస్సై శ్రీనివాస్,సిబ్బందిని ఏసీపీ అభినందించారు.కార్యక్రమం లో పర్వతగిరి సీఐ రాజ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి కోకాపేట్ నియోపోలీస్ ట్రంపెట్

**లంఛానంగా ప్రారంభించిన సిఎ రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

కోకాపేట వద్ద నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్‌ను సోమవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. హెచ్ఎండీఏ నిర్మించిన నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాన్ని ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్ట్ చేస్తూ ట్రంపెట్‌ను నిర్మించారు. నియో పోలిస్ ప్రాంతంలో భారీగా రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాజెక్టులు నిర్మితమవుతున్నాయి. దీంతో నియోపోలిస్, కోకాపేట ప్రాంతంలో భారీగా ఐటీ- కంపెనీలు తరలి రానున్నాయి. ఫ్యూచర్ ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ ట్రంపెట్ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ ట్రంపెట్ జంక్షన్‌తో మోకిల, శంకర్‌పల్లి ప్రాంతాలకు ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. నియో పోలిస్ నుంచి ట్రంపెట్ ద్వారా 20 నిమిషాల్లో ఎయిర్ పోర్ట్ చేరుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అలాగే నియోపోలిస్ నుంచి పైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలికి ఈజీగా కనెక్టివిటీ-ఉంటుందని పేర్కొంటు-న్నారు. ఓఆర్ఆర్‌కు కనెక్ట్ చేసేందుకు నియోపోలిస్ వద్ద ట్రంపెట్‌కి రెండు చోట్ల టోల్ గేట్స్ ఏర్పాటు చేశారు. ఈ నియో పోలిస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో.. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితోపాటు- పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. కోకాపేట వద్ద నియో పోలీస్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో ఆయన వారికి అభివాదం తెలిపారు.

# బీహార్‌లో సర్ పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

బీహార్‌లో ఈసీ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పక్రియలో ఆధార్‌ను చెల్లుబాటు- అయ్యే గుర్తింపు పత్రంగా పరిగణించాల్సిందేనని సుప్రీంకోర్టు కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. సర్ డ్రైవ్‌లో ఓటర్ గుర్తింపు కోసం ఆధార్‌ను 12వ గుర్తింపు పత్రంగా స్వీకరించాలని ఈసీకి సూచించింది. అయితే, ఆధార్ కార్డు పౌరసత్వ రుజువుగా మాత్రం పనిచేయదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సర్ పక్రియలో ఆధార్ కేవలం ఓటర్ గుర్తింపు పత్రంగా మాత్రమే పని చేస్తుందని దేశ అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రాష్ట్రంలో ఎన్నికల సంఘం స్పెషల్ సర్ డ్రైవ్ చేపట్టింది. ఓటరు జాబితాలను సమగ్రంగా సవరించడానికి, నవీకరించడానికి ఎన్నికల సంఘం నిర్వహించే ఒక పక్రియ. సర్ ముఖ్య ఉద్దేశ్యం ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దడం, కొత్త ఓటర్లను చేర్చడం, చనిపోయిన లేదా నియోజకవర్గం మారిన ఓటర్ల పేర్లను తొలగించడం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పక్రియలో ఓటర్లు తమ గుర్తింపు కోసం సర్ ఫారమ్‌తో పాటు- 11 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి అధికారులకు సమర్పించాలి. ఈ 11 గుర్తింపు పత్రాల్లో డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్ వంటి పత్రాలు ఉండగా.. ఇందులో ఆధార్ కార్డును చేర్చలేదు ఎన్నికల సంఘం. గుర్తింపు పత్రాల్లో ఈసీ ఆధార్ కార్డును పరిగణలోకి తీసుకోకపోవడాన్ని సవాల్ చేస్తూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై సోమవారం న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. సర్ పక్రియలో ఆధార్ కార్డును 12వ గుర్తింపు పత్రంగా పరిగణలోకి తీసుకోవాలని ఈసీని ఆదేశించింది.

# ఐదేళ్లలో విద్యను భ్రష్టు పట్టించిన వైకాపా

**మంత్రి కొల్లు రవీంద్ర విమర్శలు**

**విజయవాడ,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

మెడికల్ కాలేజీలపై వైకాపా నేతల వ్యాఖ్యలను మంత్రి కొల్లు రవీంద్ర ఖండించారు. అభివృద్ధికి, అమ్మకానికి తేడా తెలియని వ్యక్తులు వైకాపా నాయకులని ఎద్దేవా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనలో వైద్య విద్యను భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. వైకాపా నేతలు తప్పుడు ఆరోపణలను నమ్ముకున్నారని విమర్శించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. పీపీపీ పద్ధతితో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తే తప్పేంటని నిలదీశారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే మచిలీపట్నం మెడికల్ కాలేజీ పనులు పూర్తయ్యాయని చెప్పారు. హామీ మేరకు సంక్షేమ పథకాలన్నీ అమలు చేశామన్నారు. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

# వైకాపా సభ్యులు ప్రజా తీర్పును గౌరవించాలి

**అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలి: స్పీకర్**

**అనకాపల్లి,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్) :**

అసెంబ్లీ సమావేశాలకు హాజు కావడం ద్వారా ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వైకాపా సభ్యులకు సూచించారు. గెలిపించిన ప్రజలను వంచించడం తగదని అన్నారు. ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ నెల 18 నుంచి ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశాలకు వైకాపా ఎమ్మెల్యేలు హాజరుకావాలని శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు కోరారు. సోమవారం అనకాపల్లిలో పర్యటించిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. యూరియాపై వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని సమస్యలపై చర్చించేందుకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలన్నారు. అందరు ఎమ్మెల్యేలలాగే వైకాపా ఎమ్మెల్యేలకు కూడా సమయం ఇస్తామని స్పీకర్ అయ్యన్న పాత్రుడు స్పష్టం చేశారు. సమస్యలపై చర్చించడానికి విపక్ష పాత్రఅసవరం లేదన్నారు. అది ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రకారం వస్తుందే తప్ప డిమాండ్ చేస్తే రాదన్నారు.

# చర్లపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత సిగ్గుచేటు

**మహా పోలీసులు వచ్ఏ వరకు మన పోలీసులకు తెలియదా**

**సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 8(జై భీమ్ న్యూస్):**

మహారాష్ట్ర పోలీసులు వచ్చి 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ ను పట్టుకుంటే తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. 12 వేల కోట్ల డ్రగ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి, ఇక్కడి కంపెనీలో కార్మికులుగా చేరి, నెలల తరబడి పనిచేసి అక్కడ డ్రగ్స్ తయారు చేస్తున్నారని నిర్ధారించారని కేటీఆర్ తెలిపారు. ఆ తర్వాత నీకు, పోలీసులకు సమాచారం లేకుండా 12 వేల కోట్ల రూపాయల డ్రగ్స్ పట్టుకున్నారని పేర్కొన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ పోలీసులు, ఇంటెలిజెన్స్, ఈగిల్, హైడ్రాలు ఏం చేస్తున్నాయని కేటీఆర్ ప్రశ్నించారు. 21 నెలల నుంచి ఆ డ్రగ్స్ కంపెనీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏమైనా ముడుపులు ముట్టాయా అని నిలదీశారు. ఇంత మొత్తంలో డ్రగ్స్ దొరకడం భారతదేశంలోనే ఇది రెండో ఘటన అని కేటీఆర్ తెలిపారు. గతంలో గుజరాత్‌లో 21వేల కోట్ల డ్రగ్స్ దొరికాయని కేటీ-ఆర్ గుర్తుచేశారు. దాని తర్వాత ఇప్పుడు హైదరాబాద్ చర్లపల్లిలో 12 వేల కోట్ల విలువైన డ్రగ్స్ దొరికాయని తెలిపారు. మహారాష్ట్ర పోలీసులు వచ్చి ఇంత డ్రగ్స్ పట్టుకున్నప్పటికీ తెలంగాణ పోలీసులకు సమాచారం లేకపోవడం సిగ్గుపడాల్సిన విషయమని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి ముడుపులు అందాయేమో, అందుకే చూసి చూడనట్టు ఉన్నారని అనుమానం వ్యక్తం చేశారు. లేదంటే ఎవరు పోస్టులు పెడుతున్నారు.. ఎవరు రీట్వీట్‌లు పెడుతున్నారో చూడటం, గణేశుల దగ్గర కేసీఆర్ పాటలు పెట్టిన డీజే బాక్సులు తీసుకుపోవడంలో బిజీగా ఉన్నారేమో అని ఎద్దేవా చేశారు.

# జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదు

**శ్రీకాకుళం,సెప్టెంబర్8(జై భీమ్ న్యూస్):**

ఏడాది అంతటికి ఒకేసారి యూరియా నిల్వ చేసుకోవాలనే రైతులు ఆలోచనతోనే యూరియా సమస్య తలెత్తిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎకరాకు 25 కేజీల యూరియా వాడాలని సూచించారు. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని 25 కేజీల చొప్పున మూడు విడుతలుగా రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కొరతపై అన్నదాతలు ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఎరువుల నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఉద్ఘాటించారు. సోమవారం శ్రీకాకుళం రూరల్ మండలం తండెంవలస గ్రామంలో ఎరువులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే, యూరియా పంపిణీ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. ఇది వ్యవసాయ శాస్త్రజ్ఞుల సూచనలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. దేశంలో దీనికి సంబంధించిన సర్వేలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఆలోచనలు చేశాయని వివరించారు మంత్రి అచ్చెన్నాయుడు. ఈ సంవత్సరం 70శాతం మార్క్‌ఫెడ్‌కు, 30 శాతం ప్రైవేట్ షాపులకు కేటాయించారని గుర్తుచేశారు. యూరియా రాదేమోనని మూడు విడతల్లో వేయాల్సిన దానిని ఒకేసారి అన్నదాతలు తీసుకుని నిల్వ చేయడంతోనే యూరియా సమస్య వచ్చిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా యూరియా సరఫరా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరమైతే ఇంటింటికీ యూరియా ఇస్తామని వెల్లడించారు. రూ.300 కంటే ఎక్కువకు యూరియా అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.


# ఈ నీరు అమృతంతో సమానం!

ప్రస్తుత కాలంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలి వల్ల శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వాటిలో ముఖ్యంతో వయసుతో సంబంధం లేకుండా వచ్చే స్థూలకాయం ఒకటి.ఊబకాయాన్ని తగ్గించుకోవడానికి మంచి ఆహారం, వ్యాయామమే మార్గం. అంతేకాకుండా కొన్ని ఇంటి చిట్కాలను పాటించడం వల్ల బరువు తగ్గొచ్చని మన పెద్దలు చెబుతున్నారు. బరువు తగ్గడానికి, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే.. నిమ్మ, తేనె: ఒక గ్లాసు నీటిలో సగం నిమ్మకాయ, ఒక చెంచా తేనె, చిటికెడు ఎండుమిర్చి వేసి తినాలి. నల్ల మిరియాలలో పైపెరిన్ అనే మూలకం ఉంటుంది. ఇది శరీరంలో కొత్త కొవ్వు కణాలు పేరుకుపోవడానికి అనుమతించదు. నిమ్మకాయలో ఉండే ఆస్కార్బిక్ యాసిడ్ శరీరంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. శరీరం నుండి విషపూరిత మూలకాలను తొలగించడంలో సహాయపడుతుంది. సోంపు నీరు: 6-8 సోంపు గింజలను ఒక కప్పు నీటిలో ఐదు నిమిషాలు మరిగించాలి. దీన్ని వడపోసి ఉదయం ఖాళీ కడుపుతో వేడి వేడిగా తాగాలి. ఇది అధిక ఆకలి సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. అంతేకాకుండా తినాలనే కోరికను తగ్గిస్తుంది. ఇది శరీరంలోని మురికిని శుభ్రపరుస్తుంది. మూత్రవిసర్జన, చెమట అధికంగా వచ్చేలా ప్రేరేపిస్తుంది. జీలకర్ర నీరు: జీలకర్ర నీటిని తాగడం వల్ల స్థూలకాయం త్వరగా తగ్గుతుంది. ఇందులో క్యుమినాల్డిహైడ్, థైమోక్వినోన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఆర్థరైటిస్ , కీళ్ల నొప్పులు వంటి పరిస్థితులు ఉంటే, చికాకు, వాపును తగ్గించడంలో జీలకర్ర నీరు ప్రభావవంతంగా ఉంటుంది. మెంతి గింజల నీరు: మెంతి నీరు తాగడం వల్ల స్థూలకాయం తగ్గడమే కాకుండా మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది. రక్తంలో గ్లూకోజ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో మెంతులు సహకరిస్తాయి. మెంతి నీటిని తయారు చేయడానికి, ముందుగా 1 టీస్పూన్ మెంతి గింజలను 1 గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. దీని తరువాత, ఉదయం నిద్రలేచిన తర్వాత, ఈ నీటిని వడపోసి ఖాళీ కడుపుతో తాగాలి.



# గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.




# అలాంటివారు ఈ పండు తినకండి!

జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.



# పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?



వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వామును నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.

## గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?


ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు. చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి



సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

## పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు


మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్ఫరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

## పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్ళ తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



## జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.



జై భీమ్ POWER OF PEOPLE

# చిత్ర పరిశ్రమలో ఎవరి స్వార్థం వారిదే

**కిష్కింధపురి హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్**

ఇండస్ట్రీలో మన అనుకునే వాళ్లు ఉండరని ఎవరి స్వార్థం వారిదని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం 'కిష్కింధపురి' ఈనెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఇండస్ట్రీలో స్నేహితులు లేరని తెలిపారు. నేను ఓపెన్‌గా ఉంటాను. మనసులో ఏదో పెట్టుకొని ఇలా మాట్లాడితే, ఆటిట్యూడ్ చూపిస్తే అభిమానులు పెరుగుతారేమోనని ఎప్పుడూ లెక్కలు వేసుకొని మాట్లాడలేదు. 'భైరవం' కంటే ముందు చాలా తక్కువగా మాట్లాడేవాడిని. ఈ మధ్య ఎక్కువగా మాట్లాడుతున్నాను. ఇండస్ట్రీకి వచ్చినప్పటి నుంచి ఒకేలా ఉన్నాను. మనసులో ఏదైనా ఉంటే నిద్రరాదు.. ఏవేవో ఆలోచనలు వస్తుంటాయి. అందుకే ఓపెన్‌గా ఉంటా. నేను ఎవరి విషయంలోనైనా బాధపడితే వాళ్లకు మొహం మీదే చెప్పేస్తానని ఒప్పుకున్నారు. ఇండస్ట్రీలో ఎవరి స్వార్థం వాళ్లకు ఉంటుంది. మన అనే వాళ్లు ఎవరూ ఉండరు. ఇదొక సముద్రం లాంటిది. లోతు ఎంత అనేది దీనిలో దిగిన వాళ్లకు మాత్రమే తెలుస్తుంది. ఇండస్ట్రీలో కూడా ఫ్రెండ్స్ ఉండి ఉండొచ్చు.. కానీ, బయట ఉన్నంత స్వచ్ఛంగా ఇక్కడ ఉండరు. మనతో బాగుంటారు.. మనం పక్కకి వెళ్లగానే మన గురించి మరోలా మాట్లాడతారు. నేనెప్పుడూ ఎవరి గురించి తప్పుగా మాట్లాడను. చిన్నప్పటి నుంచి అంతే. గాసిప్స్ కూడా విననని అన్నారు. ప్రేక్షకులు థియేటర్‌కి రావడం లేదనేది చాలా మంది చెబుతున్న మాట. కానీ, మంచి సినిమా అయితే కచ్చితంగా వస్తారని నేనెప్పుడూ నమ్ముతా. ఓ మంచి కథతోనే మా 'కిష్కింధపురి' తెరకెక్కింది. ఆద్యంతం ఈ చిత్రం థ్రిల్‌ని పంచుతుంది. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి అద్భుతమైన కథని రాసుకుని తెరపైకి తీసుకొచ్చారు. థియేటర్లో ఫోన్ చూసుకునే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా ఈ సినిమా థ్రిల్‌ని పంచుతుంది. సంగీతం, విజువల్ ఎఫెక్ట్స్ ఈ సినిమాకి చాలా ముఖ్యం అన్నారు బెల్లంకొండ సాయిశ్రీనివాస్.




# మల్లెపూలు గొల్లుమన్నవి

**ఎయిర్‌పోర్టులో నటి నవ్యకు లక్ష జరిమాన**

మల్లెపూలు తీసుకెళ్లినందుకు.. ఓ నటికి రూ. 1.14 లక్షల జరిమానా విధించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇటీవల ఓ ఈవెంట్‌కు హాజరయ్యేందుకు మలయాళ నటి నవ్య నాయర్ ఆస్ట్రేలియా వెళ్లారు. ఆ సమయంలో తన బ్యాగులో నవ్య మల్లెపూలను తీసుకెళ్లారు. మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టులో వాటిని గుర్తించిన సిబ్బంది అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అక్కడి అధికారులు ఆమెకు రూ. 1.14లక్షల జరిమానా వేశారు. ప్రపంచంలోని అత్యంత కఠినమైన బయోసెక్యూరిటీ- చట్టాలు ఉన్న విమానాశ్రయాల్లో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ ఎయిర్‌పోర్టు ఒకటి. ప్రయాణికులు పండ్లు, విత్తనాలు, పూలను తీసుకువెళ్లడం అక్కడ నిషిద్ధం. వాటివల్ల ప్రయాణికులకు వివిధ రకాల వ్యాధులు, తెగుళ్లు సులభంగా వ్యాపించే అవకాశం ఉండడంతో ఈ నిబంధన పెట్టారు. నవ్య మెల్‌బోర్న్ విమానాశ్రయానికి చేరుకున్న అనంతరం అక్కడి కస్టమ్స్ అధికారులు ఆమె బ్యాగ్‌లో మల్లెపూలును తీసుకువచ్చినందుకు జరిమానా విధించడంతో నటి లక్ష రూపాయలు చెల్లించింది. అనంతరం మెల్‌బోర్న్‌లో జరిగిన ఓనం కార్యక్రమంలో నటి నవ్య తనకు ఎదురైన అనుభవాన్ని చెప్పడంతో ఈ విషయం బయటకు వచ్చింది. తాను తీసుకువచ్చిన పూలు లక్ష రూపాయలు ఖరీదైనవని జరిమానా విధించేవరకు తనకు తెలియదని చమత్కరించింది.




# ఓజి కోసం 117 మంది మ్యూజిషన్స్ కసరత్తు

**సంగీత దర్శకుడు తమన్ వెల్లడి**




పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ డైరెక్షన్‌లో పాన్ ఇండియా గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీతో బాలీవుడ్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్ డెబ్యూ ఇస్తున్నాడు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కాగా థమన్ అదిరిపోయే అప్‌డేట్ అందించి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. థమన్‌తోపాటు- 117 మంది మ్యుజిషియన్స్ ఓజీ కోసం లండన్‌లోని అబ్బే రోడ్ స్టూడియోలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ రికార్డింగ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టూడియో ఫొటోను షేర్ చేస్తూ అందరితో పంచుకున్నాడు థమన్. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జెట్ స్పీడ్‌లో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు విడుదల చేసిన రెండు పాటలను అభిమానులు ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. మరోవైపు థర్డ్ సింగిల్ గురించి ఎక్జయిటింగ్‌గా ఎదురు చూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అప్‌డేట్ రానుంది. కాగా తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలుకరిస్తుండటం. డీవీవీ ఎంటర్- టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా తెలుగుతోపాటు- పలు భారతీయ భాషల్లో విడుదల కానుంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో కొన్ని రోజులుగా వరుస అప్‌డేట్‌లు, పోస్టర్లతో సోషల్ మీడియాలో చిత్రబృందం సందడి చేస్తోంది. తాజాగా తమన్ ఓ మ్యూజికల్ అప్‌డేట్ పంచుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా కోసం జపాన్ వాయిద్య పరికరం కోటోను ఉపయోగించి బీజీఎం క్రియేట్ చేసినట్లు- తెలిపిన ఆయన తాజాగా మరో పోస్ట్‌తో ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. తమన్ పోస్ట్‌తో హ్యాష్ ట్యాగ్ మరోసారి సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఇది రూపొందుతోంది. ఇందులో పవన్ (శూశ ఔశశా) ఇప్పటివరకూ ఎన్నడూ చూడని పాత్రలో ఓజాస్ గంభీర అనే గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నారు. ఆయన సరసన ప్రియాంకా మోహన్ నటించారు. ఇమ్రాన్ హష్మీ విలన్. శ్రియారెడ్డి, ప్రకాశ్‌రాజ్, అర్జున్‌దాస్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం దీని పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.



# కమల్, రజనీల మల్టీస్టార్ మూవీ

**కమల్ హాసన్ ఆసక్తికర వివరాలు**

కోట్ల మంది సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న మల్టీస్టారర్ అధికారికమైంది. ఇండస్ట్రీలో అగ్ర కథానాయకుల్లో ముందు వరుసలో ఉండే కమల్‌హాసన్, రజనీకాంత్‌లు ఇప్పుడు 46 ఏళ్ల తర్వాత కలిసి స్క్రీన్‌పై కనిపించనున్నారు. వీరిద్దరి కాంబోలో మల్టీస్టారర్ రానుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమాను కమల్‌హాసన్ అధికారికంగా ప్రకటించారు. దీంతో వీరి అభిమానులు సంబరపడుతున్నారు. ఇటీవల జరిగిన సైమా అవార్డుల వేడుకలో కమల్‌హాసన్ బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. 'మీరు, రజనీకాంత్ కాంబినేషన్‌లో ఓ సినిమాను ఆశించవచ్చా' అని వ్యాఖ్యాత అడిగిన ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానమిచ్చారు. ప్రేక్షకులు మా కాంబినేషన్‌ను ఇష్టపడితే మంచిదే కదా.. వారు సంతోషంగా ఉంటే మాకూ ఆనందమే. మేమిద్దరం కలిసి నటించాలని ఎన్నోఏళ్లుగా ప్రయత్నిస్తూనే ఉన్నాం. కానీ, ఇన్ని రోజులు అది కుదర్లేదు. త్వరలోనే మీ ముందుకు కలిసి రానున్నాం. అది మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుందని స్పష్టంచేశారు. దీంతో ఈ బిగ్ మల్టీస్టారర్ అధికారికమైంది. అయితే, ఈ ప్రాజెక్ట్ వివరాలు మాత్రం ఆయన పంచుకోలేదు. ఇక వీరిద్దరి మధ్య అభిప్రాయబేధాలు ఉన్నాయంటూ వస్తోన్న వార్తలపై కూడా కమల్ స్పందించారు. 'మా మధ్య ఎలాంటి భేదాలు లేవు. ఇవన్నీ మీరు సృష్టించుకున్నవే. మేం ఎప్పుడూ ఒకరికి ఒకరం పోటీ- అనుకోలేదు. మేమిద్దరం కలిసి నటించేందుకు అవకాశం కోసం ఎదురుచూశాం. ఒకరి సినిమాలు మరొకరం నిర్మించాలని కూడా ప్రయత్నం చేశాం అని కమల్ హాసన్ తెలిపారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో వీరిద్దరి మల్టీస్టారర్ రానున్నట్లు- కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. లోకేశ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఓ సినిమాని తెరకెక్కించనున్నారని, రజనీ - కమల్ ఇద్దరూ గ్యాంగ్‌స్టర్లుగానే సందడి చేయనున్నారని కోలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. ఇదే నిజమైతే 46 ఏళ్ల తర్వాత రజనీ- కమల్ మళ్లీ కలిసి కెమెరా ముందుకువచ్చినట్టవుతుంది. ఈ ఇద్దరూ కలిసి 5 భాషల్లో 20కి పైగా సినిమాలు చేశారు. అయితే అదంతా 1970వ దశకంలోనే. ఆ తర్వాత ఈ ఇద్దరూ మళ్లీ తెరను పంచుకొనే అవకాశం రాలేదు. ఇన్నేళ్లకు లోకేశ్ రాసిన కథలో వీరు సందడి చేయనున్నట్లు- తెలుస్తోంది.




# తిరుమల కిషోర్ దర్శకత్వంలో రవితేజ చిత్రం

**ఆర్‌టి 76 సినిమాకు అప్పడే ఓటిటి రైట్స్**

బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్ లో పెడుతున్నాడు మాస్ మహారాజ. ప్రస్తుతం భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్న 'మాస్ జాతర' సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్నాడు. ఈ సినిమా ఈ ఏడాది అక్టోబరు 31న రిలీజ్ కు రెడీ అవుతోంది. మాస్ జాతర సెట్స్ పై ఉండగానే తన నెక్స్ట్ సినిమా కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రవితేజ ఇప్పుడు ఆ సినిమా షూటింగ్ కు రెడీ అవుతున్నాడు. నేనుశైలజా, చిత్రలహరి వంటి సూపర్ హిట్ సినిమాలను డైరెక్ట్ చేసిన కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. రవితేజ కెరీర్ లో 76వ సినిమాగా వస్తున్న ఈ సినిమాలో రవితేజ ÷-టసైల్ కామెడీ, కిషోర్ టేకింగ్ లో ఉండే ఎమోషన్స్ తో కలగలిపి పర్ఫెక్ట్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ సినిమాగా రాబోతోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా డిజిటల్ రైట్స్ డీల్ క్లోజ్ అయింది. ప్రముఖ ఓటీటీ- నిర్మాణ సంస్థ జీ5 రవితేజ - కిషోర్ తిరుమల సినిమా ఓటీటీ- రైట్స్ తో పాటు- శాటిలైట్ రైట్స్ ను కూడా కొనుగోలు చేసింది. ఇంకా -టైటిల్ కూడా అధికారకంగా ప్రకటించని సినిమా ఓటీటీ- రైట్స్ అమ్ముడయ్యాయి అంటే జాక్ పాట్ అనే చెప్పాలి. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ సినిమా అక్టోబర్ నెలాఖరుకు మొత్తం వర్క్ కానుంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా రిలీజ్ కానున్నఈ సినిమాలో ఆషిక రంగనాథ్ హీరోయిన్ గా నటిస్తున్నఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్ తో ÷ూరు సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మించనున్నారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM